
'ముక్తా! ఏంటీవేళ? ఎంత పిలిచినా పలకవేం? ఏ పనిలో మునిగివున్నావ్? ఇంత యిమ్మర్షై ఏ ప్రహేళికవి ప్పుతున్నావ్?... వోహో? కథ చదువుతున్నావా? పనిలేని ఆడవాళ్లందరికీ ఇదో అబ్సెషన్!' అని ముక్త భర్త అన్నాడు.

'నేను చదువుతున్నది మామూలు కథ కాదండీ! నడుస్తున్న చరిత్ర, కళ్లకుకట్టినట్లు విషయం అంతా సౌకర్యంగా పూసగుచ్చిన మా చెల్లెలి వుత్తరం'




'అయితే యింకేం? కారణం బలీయంగా వుంది. ఇంతకన్నా మరులుకొలిపే మందు మరేం వుంటుంది?' ఆ వుత్తరంలో తెలంగాణ పలుకుబడి నంతా ఆ మాటల పిట్ట సుతారంగా ఏరిదండలల్లి గంపలకెత్తి పంపివుంటుంది. నీవు కళ్లకద్దుకు కుంటూ సిగలో సింగారించి మురుస్తూ భద్రంగా మోసుకెళ్లి చేలో పువ్వంటూ ఇంటింటికీ వాయనం పంపకపోతావా? ఇక పరిసరాలన్నీ ఆ పరిమళంతో సురభిళించకపోతాయా?'

'ఆఁ! ఆ పని చేసిందీ, చేసేది నేను కాదండీ! మీరే! 'జుంటితేనెల్లాంటి సిసలైన తెలుగు మాట తీసి చూడండి' అంటూ ఖంగున మ్రోగే దాని కంఠంతో ఆ కథలన్నీ టేపు చేయించి, క్యాసెట్లు వినిపించింది మీరా? నేనా? నిజమే! ఆ కథలో విన్న వారంతా మకరందాసక్తమైన తుమ్మెదల్లా ఆకర్షితులు కాలేదా? ఇక్కడ అమెరికాలో ఉంటున్న తెలుగువారు కూడా ప్రభావితులై 'ఏమో అనుకున్నాంగానీ మీ తెలంగాణ యాసలో కూడా ఇంతరుచీ, సొగసులున్నాయా? అంటూ చిత్రపోతున్నారు?

'ఆగు! ముక్తా! వాళ్లసంగతేమో? నాకు తెలియదు కానీ, నన్నుముందు చిత్రపోతూ శిలా విగ్రహం కాకుండా నిలదొక్కుకోనివ్వు 'చిత్రపోవడం' ఎంత సొగసైన పదబంధం! ఇది నీ సొంతమా? కాక చెల్లెలి ప్రభావమా? ఏమైతేనేం? ఇద్దరూ ఒక కొమ్మపువ్వు లేగా? సరే! ఆ వుత్తరమేదో? కాస్తగట్టిగా చదువ్, నేను వింటాను.'

ముక్త వుత్తరం చదవడం ప్రారంభించింది.

'అక్కా! నీవిప్పుడు కాపురం వుంటున్నది. ఏడేడు లోకాల్లో ఏ లోకమోకాని, అందరినీ ఆకర్షించే జాదూ ఘర్‌లాంటి అమెరికా మహానగర సముదాయాల్లో మన తెలుగువారు కూడా చాలామంది ఉన్నారనీ, అక్కడ మీరంతా ఇప్పుడు, గుళ్లూ, గోపురాలూకట్టు కుని పండగపబ్బాల్లో కలిమిడిగా వేడుకలు జరుపు కుంటున్నారని విన్నాను. నిజమే!

'వస్తువు కరువైతేగాని దాని విలువ తెలిసిరాదు.

వారంత అటూఇటూ కాని త్రిశంకు స్వర్గ నిర్మాణంలో తమకుతామై చిక్కుపోతున్నారు. ఆకృత్రిమ స్వర్గ నిర్మాణం కూడా మాటల్తో పని కాదుగదా? అయినా పరుగులు మాత్రం తప్పడం లేదు.

అంతెందుకు? మొన్నమొన్నటి దసరా విశేషాలే చూడరాదూ! నీకు తెలిసినంతవరకు మనూరి సగటు జన కలయికకు క్లబ్బులంటూ వేరేలేవు కదా? పండగ సంబరాలె, ఆ వెలితిని తీరుస్తూ ద్విపదదాయకంగా వుపకరిస్తుంటాయి. ఈ పండగ పరంపరలోనే మనవూళ్లో ఆడవారికి 'బత్కమ్మ' మగవారికి 'దసర' వుల్లాసానికి వూపిరిపోసే పండుగలు.

ఈ కారణం వల్లేకాబోలు ఈ పండుగను 'కలెగల్పుల పండు'గనీ పూల పండుగనీ, 'ఆటపాటల పండు'గనీ, 'సింగిణీల పండు'గనీ, 'విజయప్రస్థానపువేళ' అనీ, 'ఆయుధపూజోత్సవ' మనీ, 'అపరాజితాదేవి కొలుపు' అనీ, 'ఆదిశక్తి విశ్వరూపవైభవం'అనీ, 'ముగ్గురమ్మలపండుగ'అనీ, 'విజయదశమి'అనీ, 'సీమలు అతిక్రమించే వేళ' అని ఎవరెవరి ఎరుకను అనుసరించి వారు భావిస్తూ సామూహికంగా వేడుకలు జరుపుకుంటారు. ఈసారి కూడా సంబరాలకేం కొదువకాలేదు, కానీ జరిగిన తీరులో మాత్రం రంగూ రుచీ, భేదించింది.

అక్కా! మరిచానే, బావకు అసలు సిసలైన తెలంగాణ పఫ్ కావాలి కదూ? సరే! అలాగే వ్రాస్తున్నాను.

అక్కా! రివాజుపోంటి ఈత్యాపగూడ మనూరి పెచ్చైర్వు ఎన్కవున్న దేవునిగట్టుకాడ ఎల్మిన తిర్మల దేవుని గుడికాడ్కి జమ్మికివోయిన్రు. అయితే, అట్లపోయినోళ్లు, 'బంగారం బెడ్తుండ' బావ 'అన్న' అంట అల్లిబిల్లై కాగలిచ్చుకోకుండ, 'నజాకత్‌గ దస్ర శుభాకాంక్ష'లంట జెప్పుకున్నరు. నాజూకు మాటలల్ల బంగారం బెట్టుకొని, నగిముర్సుకుంట 'నమస్తే' జెప్పుకున్నరు. యాదో ఒకలిద్దరు ఎన్కటోళ్లు మట్టుకు కాళ్లకు మొక్కి జమ్మి పెట్టినోళ్లను 'సల్లగ బత్కుబిడ్డ' అంట దీవెనార్తులిచ్చిన్రు.

ఈసారి జమ్మికెళ్లుడు గూడ వోట్ల సభోల్నెసాగింది.

కొమ్మ్మాదుకుంట తప్పెట్లోళ్లు ముందు నడువంగ పంచులు, వూరిపెద్దలు,అటెంక పోరగాండ్లు,

డిరిల్లుజేసినట్ల నడుస్కుంట సెర్వుగట్టుజేరిన్రు.

ఇంతకు అసలు సంగతి సెప్పుడే మర్శిన. ఈసారి మనూరి సర్పంచ్‌లు, కాపుకర్ణపోండ్లుగాదు. అందరి కన్న అడ్కనవడ్డ బీరడు లేకుండెనా? వాని కొడ్కు రాజం అయిండు.

చెప్పాల్నంటె యామాటకామాటే గని, రాజం నూట్లొక్క మనిషి. మెప్పితమైన గుణం. గద్దెక్కికూ సున్ననంట నీల్గుడు లేదు, నిక్కుడులేదు. గసం గింజంత గూడలేకిడి తనం గాన్రాని మణిపూస. నయబయాలునోడు. అందికె మనోండ్లుగూడ అరమరికెలిడ్సి జెమ్మికెల్లిన్నారు అర్గులమీద జతజతన గల్సి కూసున్నరు. ఈవైబోగం జూసి కడుపునిండంగా రాజంతల్లి సంతోసాన కండ్లొత్తుకున్నది.

అయ్యగారు ఎల్లిపాయ పటాకులు ఏగినట్ల మంత్రం జదివి, జమ్మిచెట్టును పూజిచ్చి, పెద్దలకు బంగారం బెట్టిండు. పంతులేమొ అందరికి బూంది లడ్డు పంచిండు.

ఈ తంతు యిట్ల నడుస్తుండంగనే మనూళ్లకెల్ల చెండాటల సెయిదిర్గి రూడిదేల్న మైసయ్య వూరి దుడ్డెగాళ్లల్ల ఆర్యమైన దుడ్డెలను ఏరి, తొడల కాడ్కి నెకర్లు దొడిగిచ్చి రొండు జట్లొలెజేసి నిలవెట్టిండు. వాళ్లేమొ అప్పుడుగాదిప్పుడంట సింగిడి ఎక్కువెట్టిన బాణాలోలె నిలవడ్డరు.

అందరికండ్లు కలువతోరణాలు గట్టంగ చెట్టంత నర్సిమ్మారెడ్డి లేసి రాజంమెళ్ల పూలదండేసి బంగారువెట్టి ఎదకుఎద గల్పిండు. రాజం ఎంటనె బిసది ప్పినట్లలేసి వొంగిదండం బెట్టిండు. అందరు అబ్బురపోయిన్రు.

ఇంతట్లకే మైసయ్య 'సర్'మంట సీటిచ్చిండు. సీటిసప్పుడు సెవులవడంగనే బుజబుజమంట పోరలు వుర్కొచ్చి రొండొంకలజేరి మెర్పులోలె ఎగిరి దుంకి సెండాడివోడిన్రు గెల్సిన్రు. గెల్సినోళ్లకు పాత సర్పంచు యినాంలు పంచిండు.

గిదిట్ల జర్గుతుండంగనె 'గడ్డెపల్లి' కాణ్నుండి వెంకట్రాముడు 'బామ ఏశాన్ని' ఎంటవెట్టుకొచ్చిండు. అదివొచ్చుకంవచ్చుకమే నాదిచ్చుకుంట పాటపాడి ఎర్రదస్తి వూపుకుంట మెట్లొర్సదొక్కింది. అందరు సెబాసన్నరు.

ఇదంత జూసి వుండవట్టలేని కువ్వారపు మల్లిగాడు నిప్పున వుప్పేస్తినంట, కుటిలపు బుద్ధి, సేతులు నల్సుకుంట.

"అయ్యా! యిప్పటి కరామతంత జూస్తుంటె, సచ్చి సొర్గానవున్న బ్రహ్మంగారు జెప్పింది అక్షరాల సత్తెవనిపిస్తుండది. నిజంగజూస్తె బ్రహ్మంగారు మనిషిగాడు. బ్రహ్మయ్య అవుతారమోల్నే గానొస్తుండది. కాకుంటె? ఈ యాళ్ల మనకండ్ల ముంగల జర్గిన తమాస యాణ్ణన్నజూసినమ? యిన్నమా? అచ్చం సీనిమోల్నే నడ్సెగదనయ్యా ఎవ్వారమంత! యింగ రేపటినాట్కి ఎత్తుపల్లాలంట మిగులువాటు గండ్లవడ్తాది? ఎత్తొంపులన్నికలెదున్నంగ పొలమంత గొర్రుగొట్టినట్ల సాపుగయి మణుసులంత ఏకార్థువమయ్యే మంచి దినాలొస్తుండయి. అది గుడంగ శానదూరం గాదు, కనుసూపుమేరల్నే కానొస్తుండది" అంట వూదు పొగేసె అందర్ని కలెజాసిండు.

## పవన్ మనోగతం



సక్సెస్‌లో అన్నయ్య చిరంజీవితో పోటీ పడుతున్న పవన్ కళ్యాణ్ తనకు నటనమీదికంటే దర్శకత్వం పైనే మోజు ఎక్కువని అంటున్నారు. భవిష్యత్తులో తప్పక దర్శకత్వం వహిస్తానని, అందుకు కావలసిన స్ఫూర్తి లభించిన వెంటనే తన దర్శకత్వంలో చిత్రం ప్రారంభమవుతుందని ఆయన అంటున్నారు. అంతేకాదు, తాను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్సతో పాటు అన్ని అంశాలకు ప్రాధాన్యమిస్తారుట ఆ చిత్రంలో. ఆయన కోరుకునే స్ఫూర్తి వెంటనే లభించాలని అభిమానులు కోరుకోవడం సహజమే కదా.

ఈ పొగవాసన అంతట అల్ముకోక తొలిగనె మన్సులున్న మాట ఎన్కముందాడక, కుండ వలగ్గొట్టినట్ల మాట్లాడ్కం అలువాడైన యాదగిరి "ఏందో? మల్లన్న నీవు నూరను, ఆరను, ఏం మంచో? ఏం? సమానమో? నాకుమట్కు అంతనాట్కమోల్నే గానొస్తుండది? యాడుండది మంచి? ఎక్కడుండది సమానం? తాడకంత మాటల్లనే! మాటలుజూస్తే కోటలు దాట్తయి గని మనుసులు మట్కు యాండవె! గొంగడి అంటె వున్నకాణ్ణె" అంట ఎడ్డీర్కంలవడెవుండరు. ఇదంత భ్రమ. యింద్రజాలపు తమాస. నాల్కెతీసి మాటలు అంటవుల్ల యిర్సిండు.

ఎవ్వారంల తాకిముగ్గి, నెత్తినడ్సిన కర్ణప్పంతులు యీ మాటలన్నియిని అయ్యో! పండుగ పూటల్ల అపశకునమోలె, కడివెడు పాలల్ల కల్లుసుక్క గల్సినట్ల లొల్లి పుట్టగలదంట గొంతు సవరిచ్చుకోని పెత్తనం

> మంచిసెడ్డలనేటివి జీవికి జీవలక్షణాలు. పుట్టుకతోటే వస్తయ్. ఇది గుత్పసేతవట్టినోనిదే రాజ్జెం. సిన్నశాపను జూస్తే పెద్ద శాపకు నోరూరక తప్పుతాది? తప్పదుగని సంగమంట ఏర్పడ్డంక అందుట్ల వో కట్టువాటు నడ్పెటందుకు తప్పువొప్పు అంట వో గిరిగీసిన్రు అన్నడు.

నెర్పినట్ల 'ఆవేం! మాటలు యాదగిరి? నీవు మరంటె మరి? యింతకటీనంగ మాట్లాడగూడదు. పురాగ మంచిగాని సెబ్రగాని యాడవుండదు. యింతో అంత కల్తివుండనే వుంటది. ఎన్కటికీ, యిప్పటికీ సింతాకంతన్నబాగైనమా? లేద! అంట జూడాలెగని, మొదటికే మోక్షంలేదంట, మొకందిప్పి గుండుసున్న సుట్టనంటెఎట్ల? నల్గురికి మెప్పుపితం గావద్దా?

ఇట్ల నాసేతిని జూడు! యీసేతికున్న అయిదేళ్లు సమంగవుండవి గట్టన? ఒక్కసేతికున్న ఏళ్లే సమంగ లేనికాడ, తీరు తీరు మనుసులు గల్సిన సంగంల అంత ఆర్కలు ఆరవోసినట్లు సమానం అంటె ఎట్ల కుదుర్తది. ఎన్ని ఎత్తు వొంపులున్న పొందికంగ పనిన డ్సుడెగనం. ఆ కల్సికట్టుతనమె మనకు కావాలె. అదె తెల్విగల్లతనం. మనుసులకె గాదయ్యా కట్టువాటు, నోరులేని జీవరాసులకు గూడవుండది. నోరులేని జీవరాసులను గూడ నడిపిచ్చె నాయకుడంటవుండదు.

వుండాలె. గని వొక్కటి మట్కు మరువకుండి. గుడ్డెద్దు సేన్లవడ్డట్ల ఎన్కముందు సూడకుండ నిలవడ్డోళ్ళనంత పెబ్బుంట ఎన్నుకోకుండి. తెల్విమంతుణ్ణి, నల్గురికి మంచిజేసెటోణ్ణి ఎన్నుకోండి. అసొంటోడైతేనే యిందాక ఎర్గనోళ్లం నడుస్తున్న ముండ్లబాటను దప్పిచ్చి, పూలబాటపొంటి నడిపిస్తడు. లేకపోతె గొర్రెదాటుపనైతది. అందికె పెద్దసిన్న తారతమ్యం అంటవుండుడు మంచిది" అన్నడు.

ఇంతట్లకె పెత్తందారి తనంల వొడ్సు, వొంపుల్దెల్సిన కర్రెతిమ్మారెడ్డి అందుకోని "అయ్యా! మీరు పదిగలశాస్త్రాలు వోడవోసి సారం ఎళ్లదీసి సెప్పినా, పుర్రెన పుట్టినబుద్ధి పుల్లెలేసిన పోదంట వూకె అన్నారయ్యా?

మంచిసెడ్డలనేటివి జీవికి జీవలక్షణాలు. పుట్టుకతోటే వస్తయ్. ఇది గుత్పసేతవట్టినోనిదే రాజ్జెం. సిన్నశాపను జూస్తే పెద్ద శాపకు నోరూరక తప్పుతాది? తప్పదుగని సంగమంట ఏర్పడ్డంక అందుట్ల వో కట్టువాటు నడ్పెటందుకు తప్పువొప్పు అంట వో గిరిగీసిన్రు అన్నడు.

ఈ మాటలిని వూకె వుండలేని హరికత బాపనయ్య సూపుడేలు ముక్కుమీదేస్కోని "అయ్యలూ! పురాణాల కతలన్ని వుక్కిట వట్టినోణ్ణి నా మాటలు గూడ యినిపిచ్చుకోండి. ఎందుకన్న మంచిది, నీటి గుణం దెల్సుకుంటె బత్కంత సాపుగ నడిపిచ్చుకోవచ్చు. భూమి వాటం జూసి నీళ్లు వార్తయి. అవి యానాటికైన ఎత్తునుండి పల్లానికె వార్తయి. ఈ యాళ్ల మనం ఎత్తు మీదుండం, అవి యాసాప కింద కన్న వోని అంట బేఖబరుగ గూసోకుండి. నీళ్లను పాపం అనకుండ అని నిప్పుకన్న వుపద్రంగ కొంపలు గూలుస్తవి. వున్నట్లుండి, అవిటె తిక్కదిర్గి నా సాపకిందికె రావొచ్చు, నిన్ను తడ్పి ముద్దజేయొచ్చు. నీకు నిల్వనీడ కట్టబట్ట లేకుండ జేయొచ్చు., నీళ్ల గుణం చెంచలం.

మీకు దెల్వదు. ఆడిన మాటలు గాలిల వోతయి అంట అనుకోకుండి. ఈ మాటలన్ని ఆకాశాన శబ్దబ్రహ్మకాడ తుమ్మెదలోలె గుయిఁగుయిఁ మనుకుంట గుంపుగూడి వుంటయంట. లేకపోతె యిప్పటి రేడియో, గీడియో యాడికెళ్లొచ్చింది. అందికె బద్ధురంగ మాట్లాడుండి' అంట సత్తెం జెప్పిండు.

కామ్యక వొనంల ద్రౌపతమ్మ తప్పాలకు అంటుకున్న మెక్కంటోలెయింగా కొంచెం వంత మంచితనం తనండ్ల మిన్కు మిన్కు మంటున్న మిగిలిచ్చుకు రామయ్య ఉండవట్టలేక — "అయ్యో ! ఈ యాళ్ళ అందురం పాడిన పాటంట దినాలు మార్నయ్; మనం మారాలె, ముందుకు వోవాలె, మనోండ్లకు సదువు రావాలె, అంటుండం; నిజంగనె, సదువన్నది మనిషికి ఎల్తురు జూపెకన్న సొంటిది. గని ఉత్తవోనుమాలు గుర్తువట్టుడు మట్టుకె సదువంటే మట్కు నాకు మెప్పితంగాదు. సదువంటే మనిషికి జౌగాములు దెల్పెగానం అది లేకుండా ఈ నడ్మ నడ్మంతరపు సదువులంటొచ్చి మందికి మన్ను మిన్నుగాన్రాకుండజేసినయ్. ఆవుపాటం మొదలెల్ల నేర్వనోడు గూడా "అమ్మో ! నేను సదువుకున్నోణ్ణి కాయకష్టమెందుకు జేస్త? ఎత్తుకుర్సి ఎక్కి కూసుంట అంట బజారు పోంటి బాల్ దువ్వుకుంట్ల దిర్గుతుండడు" అంట మొదలు వెట్టంగనే సాయన్న అందుకోని.

"రామయ్య పంతులూ ! మీ మాటల తరీఖా ఏరే ఉంటది. ఉల్లిగడ్డ ఊరికి వొద్దన్నగని మనకు వొద్దన్ననా? అన్నకతోలె వుంటదిగని. ఈపాటి అక్షిరం తెల్వితోటి జనంల కను యిప్పంట ఏర్పడ్డదా ? లేదా ? అంటసూడాలెగని, పెద్ద పండితయ్యల తీర్ల కొనెళ్ళ సద్వి సెప్పుడు ఎవ్వరి వశం? 'సంతోసం సగం బలం అన్నరు' నాకు రాయొచ్చు, సదువొచ్చు నేను యాడవడ్తె ఆడ ఏలుముద్దర్లేసె బస్వన్నను గాను అన్న ఎర్కసాలు మనిషికి ఏన్గెఅంత బలం యిస్తది. మీ కిందెల్సయ్యా? మా బతుక్కులకతలు ! ఇన్నినాళ్ళకు సదువులంటొచ్చినకాణ్ణుంచి ఆడీ మొగ పన్రాలోలెగా కుండ సొంత బుద్ధి మీద నిలవడం నేర్పుకుంటండరు" అంటతన ఎదయిప్పిండు.

ఈవాదులన్ని యింటున్న ఎంకటేశం పెద్ద మనిషి తీర్ల మెసులుకోవాలని గొంత సరాయిచ్చి ఏందోనే ? అన్న ! యీ నడ్మ వుసిళ్ళ తీర్గ యిస్కూళ్ళు పెర్గి, వాన కాలం ఎండకాలం సదువులు బల్సినయ్. సదువు అడ్గంటంగ సంగాలు బలుస్తుండయి. సెప్పెటోణికి యినెటోడు లోకువంట యాసందునజూడు పుట్టగొడ్గులోలె సంగాలువుట్టి సబలంట వొచ్చి వెడ్తుండయ్. లేసినోడు, లేవనోడంత మైకి జిక్కిచ్చుకోని, పాత బూజులు దుల్పుత మంట లీడరీ జేస్కుంట దిర్గుతుండరు. 'గుండ్లు మునిగి బెండ్లు దేలి' నట్ల అసలోళ్ళు యాండరో? గని అంగడోళ్ళలొల్లె ఎక్కువైంది కంచు గంటలోలె" అంట ఆడుతున్న మాట తుది ముట్టకుండనే.

కొత్తంగ పట్నంబోయి, మెడలు దాటి బుజాల మీద సయ్యాట్లాడె పొడ్గున జునుపాలు పెంచిన ఎల్లిపాయె పటాకసొంటి ఏసుదాసు దొర్కవట్టుకోని —

అవునవును; సూస్తనె వుండము, అందరికి శకునాలు వల్కిన బల్లి తానువొయి కుడ్తికుండల వడ్డదంట. ఎదుటోనికి తిర్పెపుసిప్పసేతికియ్య అందరు ఏమన్నెలె! కడ్పునయిసం, నాల్కెన బెల్లం నింపుకోని మందికి నీతులు సెప్పొట్ల ఘనులు. నాకాణ్ణుండి నారాయణదాంక, ఏబ్రాసి నుంచి ఎచ్చెమ్మ దాంక, ఏక్తారుగాణ్ణుండి భీమన్న దాంక రంగశౌరి నుండి రామానుజందాంక, వొక్కటే పదం బాడుకుంట యింగోళ్ళను తమకుతందాన గొట్టమంటరు. ఇసొంటోళ్ళను నమ్మి నెడక బల్కిందెవరు? ఆయిర్సి బయిర్సి బయిర్సి బత్తల జేసె ఘటాన ఘటికులు" అంట జోరుగా జాడిస్తుంటె.

కపుట వాది కిష్టయ్య, ఈ నడుంగుల నాట్కాలల్ల ఏశం గట్టి, మొకాన వొదిక్కేకన్నూ ముక్కు కదులంగ, ఆ దిక్కు పండ్లెగానొచ్చటట్లనగుకుంట —

"అయ్యో ! మీరేందొ ? సబలు, సంగాలంట మాగనంగ మొగులుకు ఎత్తి మాట్లాడ్తుండరు? ఈ సబల తంతు ఎవరికి దెల్వదు? యీ సేతి మీదంగ ఎన్ని సబలు జరిపిచ్చిన? ఎందరు అయ్యగారోళ్ళు

> ఇందాకటి నుంచి మీరు జెప్పినవన్ని సూపుడు గుర్రాలె! పుట్టగొడ్గులు, వానగండ్లు, యివిటి బరువెంత? బత్కెంత? యాదన్న లెక్కలకు దీస్కోని యిలువగట్టెటందుకు? ఇవేం కాస్తయ? పూస్తయ? కనీసం కనికష్టమంట కసన్న పూడ్వ పనికొస్తవిగన్కక? ఈ నాన గండ్లు పూడ్కక? పునాదిక? గోడకా? శికిరానికా? గోలీలకా? గొట్టికాయలక? ఇవి ఎందుకు పనికిరాని పాత సిబ్బికన్న దండుగ?

యిస్టేజి ఎక్కి నోరు దిర్గని మాటలల్ల వుపన్యాసం అంటదంచి ముప్పొటల సాయిత్తెం బట్కి పోలేదు? ఇనొచ్చిన మందికి సెవులున్న మాటెగని అడ్డగోడ వెట్టినట్లె సెప్పిన మాటలల్ల యాది దెల్సిందని? ఇంగ యిషార జేసినప్పుడల్ల సేరు పటాకులు కాలినట్ల టపటప సప్పట్లు గొట్టిన్రు పాపం! ఈళ్ళేనా ? అమ్మో ! ఆర్సమైన జెట్టీల సొంటోళ్ళు నల్లదీ తెల్లదీ కలెవోసి యీతలు గొట్టలేదు? ఎన్ని నాట్కాల తండలు? ఎందరు టారికత్తెలు? ఏం ఆట! ఏం పాట? అబ్బ! ధూం తడాక! సాగిందనుకో! అయిన యిదంత వుత్తదె! నూనె బుడ్డి మీద రాసిన అక్షరాలు నిలుస్తయా? పెడ్తయా?" అంట వొర సెల్వితోటి నగెయి సపునగు సెడకుండ బదనికెనుదక్కిచ్చుకున్న దొంగ సన్నాసి మొకం బెట్టిండు.

ఈ మాట లింటున్న మొగిలిన్న సూటిగ —

"అంగట్లబ్బా అంటె ఎవరు బిడ్డ? అన్నట్ల నాట్కం బొమ్మలను నిజవంట నమ్మిక వడ్తారయ్యా? మీరేందొ కొండలు తోగి తొండలు వట్టినట్లు గడ్డిని గడ్డపారజేసి మాట్లాడవడ్తిరి?

ఇందాకటి నుంచి మీరు జెప్పినవన్ని సూపుడు గుర్రాలె! పుట్టగొడ్గులు, వానగండ్లు, యివిటి బరువెంత? బత్కెంత? యాదన్న లెక్కలకు దీస్కోని యిలువగట్టెటందుకు? ఇవేం కాస్తయ? పూస్తయ? కనీసం కనికష్టమంట కసన్న పూడ్వ పనికొస్తవిగన్కక? ఈ నాన గండ్లు పూడ్కక? పునాదిక? గోడకా? శికిరానికా? గోలీలకా? గొట్టికాయలక? ఇవి ఎందుకు పనికిరాని పాత సిబ్బికన్న దండుగ? వానాకాలం నీటి గుర్రాలోలె ఎన్ని సంగాలు పుడ్తేంది? ఎన్ని సబలు జర్గితేంది?" అంట నీళ్ళకు నీళ్ళు పాలకు పాలంట ఏరుజేస్తుంటే — మొగిలన్న గొంతుల గొంతు గల్పినట్లు శోభనాద్రి తకిరీరు చేసినట్లు లాజిగ గొంతుజేసి "నరంలేని నాల్కెకు తాళమా? తలుగా? ఎటుదిప్పితె అటే? శుద్ధి, బుద్ధి ఎందుకంట? కూసిందే కూత, కోసిందె కోడువలి! యీ సాయిత్తెపు సబలు, సంగాలు ఎందుకు? సూస్క మూర్వ సెప్పుక ఏడ్వ, ఇందుట్ల ఎంత మంది గుండె దిటువు, బుద్ధి పదునుండి తోటోణి మంచిని గోరెటోండ్లు? అంతభజనపర్లు, తందాన కాండ్లు, అర్వబత్తెపోండ్లు, నిత్తెపు శాసగాండ్లు, కైకిలి కవులు, తిరిపెపు జోగులు, బూతుగాండ్లు, వుప్పేసి లసొత్తు దల్సెటోళ్ళనయిరి. నమ్మికపు బంట్లు గన్కన, ఆపతి యాళ్ళ ప్రాణాలొడ్డినిల్సెటందుకు? అమ్మో! లింగాలను మింగె జంగమయ్యలు అంటదండుకం సదువుతుంటే రామచారిక కలిగిచ్చుకోని "మరీ అంత అన్యాలంజేయకు శోభనాద్రి. తెల్సీ తెల్వక తూర్పారవడ్తనంటే గాలి అడ్డందిర్గితె అది మనమొకాన్నె వొచ్చి పడ్తది — సింగిణీ యిడ్సిన బాణమోలె మాట నాల్కె దాట్తె మళ్ళరాదు. అందికె బద్యం! ఎప్పుడన్నగని నీళ్ళను జూసె కప్పలు, శాపలు జేర్తయి. పచ్చిగ దిల్నె బర్తలు' ఎగిసిపడ్తయి.

నీళ్ళలోతు యీతగాణికి దెల్సు, దేవునిగుట్టు పూజారికి దెల్సంట, నాకు దెల్వని దాపురికం ఉండాదియ్యా? ఆ సూపుడేలు అటుగాకుంట నీ దిక్కు వొరెప్పపాటు దిప్పుకసూడు అంట సూటిగ మాట్లాడుతుంటే — 'వాయబ్బ! నలుగువోయి తెగులయ్యె కాడ్కి వొచ్చె యీకత అంటదెల్సుకోని ఆడున్న దుడ్డెగాళ్ళల్ల చాకసొంటి వోపిలగాడులేసి 'ఏందే మామ, ఎంతసేపు బూమ్మీది ముచ్చెట్లేనా? మా తోటె జెరసేపన్న కుశాలుగా గడుపరా? ఏందే? బావా? మా సిన్నోళ్ళతోటి బంగారం ముట్టజెప్పిచ్చుకోని దీవెనార్తియియ్యరా? అంట సెముత్కారంగ ఒగర్సి మించి ఒగరు పంతానికి దిగినట్ల మాట్లాడెటోళ్ళ నోటికి తాళం ఏసినట్లజేసి నగుకుంట జతగాళ్ళను లేసి జమ్మివెట్టిచ్చిండు. సువ్వలోలె ఉన్న పోరగాండ్లంత వొంగి కాళ్ళకు దండాలు వెట్టంగనె పెద్ద మణుసుల ఎదలు ఎన్నలో లెగర్లంగ పిలగాండ్ల నుల్యాకట్టి 'యిద్దె బుద్ధులు నేర్సి, భూ తల్లిని మర్వకుండ ఎదిగి మనూరికి పేరుదేండి బిడ్డలు" అంట అక్షింతలేసి దీవిచ్చిన్రు.

ఇందాకటి వుడుకంత సల్లారింది ! ఇదంత జూసి నర్సిమ్మ రెడ్డి సూస్తుండవ? రాజం వచ్చెకాలం పోరగాండ్లదె!' అన్నడు.

'ఆఁ పిల్లలు పిల్లలె! మీ సల్లటి సేయి కోపోలె వాళ్ళనెత్తి నుంచి నడిపియ్యాలె! అంట అన్నడు. అందరు ఇండ్లడ్లకు నడ్సిన్రు. ఇదీకత! బావ ఏవంటడో గని మనూళ్ళ దసర నడ్సిన తీరు ఇది.

—మీ చెల్లెలు

●